# తూర్పు నియోజకవర్గం

ఆంధ్రప్రభ

పటమట, గుణదల, లబ్బీపేట, కృష్ణలంక

సోమవారం 12-7-2010 7


# విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ

విజయవాడ సిటీ, జూలై 11 (కెఎన్ఎన్) : యాపిల్ స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో గుణదలలో జరిగిన కార్యక్రమానికి ప్రముఖ పారిశ్రామికవేత్త కోగంటిసత్యం హాజరై విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాపిల్ సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలవల్ల అభినందన తెలిపి మరింత సేవా కార్యక్రమాలు చేయాలని సూచించారు. సంస్థ అధ్యక్షులు స్నేహలత మాట్లాడుతూ ఈరోజుల్లో చదువుకోవాలంటేఫీజుల భయం, పాఠ్యపుస్తకాలు కొరతగా ఉన్న సమయంలో మాకు చేయూతనిచ్చి కోగంటి సత్యం నడిపిస్తున్నారని చెప్పారు. ప్రతీనెలా 100కేజీల బియ్యం యాపిల్ స్వచ్ఛంధ సేవాసంస్థకు ఆయన ఇస్తున్నారని, ఈ సందర్భంగా ఆమె అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వల్లూరి జాన్ బెర్నార్డ్, చాట్ల రమేష్ కౌటిల్య, యాపిల్ సేవాసంస్థ విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.




విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేస్తున్న దృశ్యం